RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 22 | శనివారం 16 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## నీట్ విద్యార్థి రితిక్ ఆత్మహత్యకు బాధ్యులెవరు?: ప్రియాంక గాంధీ

నీట్ యూజీ 2026 పరీక్ష రద్దుతో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన విద్యార్థి రితిక్ మిశ్రా ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. పరీక్ష రద్దుతో తీవ్ర మానసిక వేదనకు గురైన రితిక్ బలవన్మరణానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం ఆరోపి స్తోంది. విద్యార్థి ఆత్మహత్య ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, పలువురు రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నారు.



## పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధంగా రాహుల్ విదేశీ పర్యటనలు.. కిరణ్ రిజిజు

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారనాడు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

### మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ

హైదరాబాద్,

ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.3కు పైగా పెంచాయి. ఈ ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వస్తాయని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేశాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి.




### హైదరాబాద్‌కు హైస్పీడ్ రైలు కనెక్టివిటీపై

# తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



హైదరాబాద్,

హైస్పీడ్ రైలు కారిడార్లపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఈరోజు (శుక్రవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముంబై, చెన్నై, బెంగళూరుకు హైస్పీడ్ రైలు కనెక్టివిటీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర రైల్వేశాఖతో కలిసి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047కు హైస్పీడ్ రైల్ ప్రాజెక్టులు కీలకమని చెప్పుకొచ్చారు. పారిశ్రామిక, ఐటీ, పర్యాటక రంగాలకు ఈ ప్రాజెక్ట్‌తో ప్రయోజనకరమని తెలిపార హైదరాబాద్ -- పుణె -- ముంబై కారిడార్‌లకు సంబంధించిన డీపీఆర్ సిద్ధం చేయాలని మార్గ నిర్దేశం చేశారు. 671 కిలోమీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. తెలంగాణలో 93 కిలోమీటర్లమేర భూసేకరణ అవసరమని తెలిపారు. హైదరాబాద్ -- బెంగళూరు, చెన్నై కారిడార్లకు 123 కిలోమీటర్ల భూసేకరణ కావాలని చెప్పారు. రైల్వేశాఖల సమన్వయంతో ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతులపై చర్యలకు సీఎస్ రామకృష్ణరావు ఆదేశాలు జారీ చేశారు.





## అందుకే వాళ్లకు వణుకు పుడుతుంది: టీపీసీసీ చీఫ్

కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే వాళ్లకు వణుకు పుడుతుందన్నారు.



## అజ్ఞాతంలో బండి భగీరథ్.. స్పందించిన బాధితురాలి తల్లి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది.

### ఇంధన ధరలు

# పెంపును రాజకీయంగా వాడుకుంటున్న పార్టీలు



పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పని పాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు.శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.

## ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి అన్యాయం చేశారు: పొన్నం

హైదరాబాద్:

దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ



ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యా యం చేసిందని దుయ్యబట్టారు. శనివారం పొన్నం తన ఫేస్ బుక్ ఖాతాలో పోస్టు చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బం డి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించా రని, నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు ఎలా పెంచిందని ప్రశ్నించారు. గతంలో యూపిఎ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరించేవారని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.



## క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా గుర్తించి ముందుకు సాగుతున్నాం : శ్రీధర్ బాబు

# నీట్ విద్యార్థి రితిక్ ఆత్మహత్యకు బాధ్యులెవరు?: ప్రియాంక గాంధీ

ఉత్తర్ ప్రదేశ్: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ యూజీ 2026 పరీక్ష రద్దుతో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన విద్యార్థి రితిక్ మిశ్రా ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. పరీక్ష రద్దుతో తీవ్ర మానసిక వేదనకు గురైన రితిక్ బలవన్మరణానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. విద్యార్థి ఆత్మహత్య ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, పలువురు రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రితిక్ మృతిపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.లఖింపూర్ ఖేరీలో నీట్ విద్యార్థి రితిక్ మిశ్రా ఆత్మహత్య చేసుకోవడం అత్యంత హృదయ విదారకమని ప్రియాంక గాంధీ అన్నారు. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నీట్ పరీక్ష రద్దు కావడంతో రితిక్ తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయ్యాడని విద్యార్థి తల్లిదండ్రులు చెబుతున్నారని ప్రియాంక అన్నారు. పరీక్షల్లో విచ్చలవిడిగా పెరిగిపోతున్న అవినీతి యువత ప్రాణాలను బలి తీసుకుంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని మండిపడ్డారు. ఈ పేపర్ లీక్‌ల పరంపర ఎప్పుడు ఆగుతుంది? అంటూ ప్రశ్నించారు. దీనికి ఎవరు జవాబుదారీతనం వహిస్తారని ప్రియాంక గాంధీ మండిపడ్డారు.కాగా, నీట్ పరీక్ష రద్దుతో తీవ్ర ఆవేదనకు గురైన యూపీకి చెందిన రితిక్ మిశ్రా నిన్న (గురువారం) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇప్పటికే రెండు సార్లు నీట్ రాసిన విద్యార్థికి సీటు రాలేదు. మూడోసారి అయినా సీటు వస్తుందని భావించిన యువకుడికి పరీక్ష రద్దు షాక్ ఇచ్చినట్లు అయ్యింది. దీంతో అతడు బలవన్మరణానికి పాల్పడ్డాడు.

# పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు







న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.3కు పైగా పెంచాయి. ఈ ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వస్తాయని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేశాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. 2024, మార్చి నుంచి పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు వీటి ధరలను లీటర్‌కు రూ.2 మేర ఆయిల్ కంపెనీలు తగ్గించిన విషయం విదితమే. మరో వైపు నయారా, షెల్ వంటి ప్రైవేట్ రిఫైనరీలు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు.. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.

# పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధంగా రాహుల్ విదేశీ పర్యటనలు.. కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారనాడు ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటరీ నిబంధనలను రాహుల్ పాటించాలని, నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనలకు ముందు లోక్‌సభ లేదా రాజ్యసభ సెక్రటేరియట్‌కు ఆ వివరాలు తెలియజేయాల్సి ఉంటుందని శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.రాహుల్ విదేశీ పర్యటనలు చేసే హక్కును తాము నిరోధించడం లేదని, అయితే సమాచారం మాత్రం ఇవ్వాలని కోరుతున్నామని కిరణ్ రిజిజు చెప్పారు. 'ప్రతి ఎంపీ విదేశీ పర్యటనలకు వెళ్లొచ్చు. కానీ మూడు వారాల ముందు సమాచారం ఇవ్వాలి. రాహుల్ గాంధీని ఆహ్వానించే ఏజెన్సీలు, సంస్థలు ఆ ఖర్చులు పెట్టుకోవచ్చు. అయితే అది విదేశీ కంట్రిబ్యూషన్ (నియంత్రణ) చట్టం కిందకు వస్తుంది. అందువల్ల ఆ సమాచారాన్ని హోం శాఖకు షేర్ చేయాల్సి ఉంటుంది' అని అన్నారు.రాహుల్ గాంధీ 2004లో తొలిసారి ఎంపీ అయినప్పటి నుంచి 54 సార్లు విదేశీ పర్యటనలు చేసినట్టు రిజిజు చెప్పారు. '54 పర్యటనలకే అది పరిమితం కాదు. ఎన్నిరోజులు ఆయన విదేశాల్లో ఉన్నారు, ఖర్చుల సంగతేమిటి? ఇవన్నీ లెక్కల్లోకి వస్తాయి. ఆ దృష్ట్యా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నిబంధనలు పాటించి తగిన సమాచారాన్ని అధికారులకు ఇవ్వాలి. మూడు వారాలకు ముందే ప్రతిపాదిత పర్యటనను లోక్‌సభ స్పీకర్‌కు చెప్పాలి. విదేశీ అతిథ్యాన్ని ఆయన అంగీకరించి ఉంటే ఆ విషయాన్ని ఎఫ్‌సీఆర్ఏ కింద హోం శాఖకు తెలియజేయాల్సి ఉటుంది' అని వివరించారు. చట్టం అనేది అందరికీ సమానమేనని, కేవలం లోక్‌సభ విపక్షనేతను ఉద్దేశించి తాను ఈ విజ్ఞప్తి చేయడం లేదని చెప్పారు. దేశంలో అమల్లో ఉన్న చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు.

# ఇంధన ధరలు పెంపును రాజకీయంగా వాడుకుంటున్న పార్టీలు: మంత్రి కిషన్ రెడ్డి ఫైర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పని పాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు.శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్యమైందన్నారు.అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరించారు.పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ పెంచిన ధరలు ఈ రోజు (శుక్రవారం) ఉదయం 6.00 గంటల నుంచి అమల్లోకి వస్తాయని తెలిపాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా గుర్తించి ముందుకు సాగుతున్నాం: శ్రీధర్ బాబు



హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

జహీరాబాద్ ను పారిశ్రామిక కారిడార్ గా మారుస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గ్రామంలో కాలుష్య నీరు ప్రవహించకుండా రీసైక్లింగ్ చేస్తున్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లా తోగర్ పల్లి-అలియాబాద్ లో కెజిఎస్ పరిశ్రమకు మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. యువత నైపుణ్యాలు మెరుగుపర్చి రాష్ట్రాన్ని శక్తిమంతంగా మార్చేందుకు చర్యలు చేపట్టామని, పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. పెట్టుబడుల ద్వారా యువతకు ఉపాధి అవకాశాల కోసం..జాతీయ ఉత్పత్తిలో రాష్ట్రంలో వాటా 10 శాతం ఉండేలా కృషి చేస్తున్నామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా గుర్తించి ముందుకు సాగుతున్నామని, వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం తోడ్పాటు కావాలని శ్రీధర్ బాబు కోరారు.

# యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్: రాజ్‌నాథ్

పుట్టపర్తి, అన్వేషనేత్రం ప్రతినిధి

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ రోజు(శుక్రవారం) పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.15,803 కోట్లతో ఘాచీజూా ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి – కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు.ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు.

# అజ్ఞాతంలో బండి భగీరథ్.. స్పందించిన బాధితురాలి తల్లి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు అయింది. దీంతో అతడిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. బండి భగీరథ్ విచారణకు హాజరు కావాలంటూ ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు. తనకు రెండు రోజుల సమయం ఇవ్వాలంటూ వారిని బండి భగీరథ్ కోరారు. ఈ నేపథ్యంలో బాధితురాలి తల్లి శుక్రవారం లేఖ విడుదల చేశారు. చట్టానికి అనుగుణంగా మైనర్ బాలిక గుర్తింపును గోప్యంగా ఉంచుతున్నామని స్పష్టం చేశారు. తన కుమార్తెకు రక్షణ, గౌరవం, భవిష్యత్తు కావాలనే ఉద్దేశంతో ఈ ప్రకటన చేస్తున్నామని వివరించారు. తమది సాధారణ మధ్య తరగతి కుటుంబమని తెలిపారు. రాజకీయ లేదా ఆర్థిక ప్రభావం కోసం.. ప్రతీకారం లేదా ప్రచారం కోసం కాదని.. న్యాయం కోసమే ఈ ప్రకటన విడుదల చేస్తున్నట్లు ఆమె వివరించారు.మౌనం కంటే నిజం చెప్పడం అవసరమని తాను భావించానని ఈ సందర్భంగా బాధితురాలి తల్లి పేర్కొన్నారు. 2025లో బండి భగీరథ్‌తో పరిచయం ఏర్పడిందని తన కుమార్తె తనకు తెలిపిందన్నారు. తమ కుమార్తెకు చదువుపై దృష్టి తగ్గేలా చేసి, శారీరక సంబంధానికి ఒత్తిడి తెచ్చారంటూ బండి భగీరథ్‌పై బాధితురాలు తల్లి మండిపడ్డారు. 2025, డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026, జనవరి1వ తేదీ తెల్లవారుజాము వరకు మొయినాబాద్‌లో జరిగిన ఘటనలను ఈ సందర్భంగా బాలిక తల్లి వివరించారు.మద్యం సేవించమని ఒత్తిడి చేసి, బలహీన పరిస్థితిలో అనుచిత ప్రవర్తనకు తమ కుమార్తెను బండి భగీరథ్ గురి చేశాడన్నారు. ఈ ఘటనతో తన కుమార్తె తీవ్ర భయం, అవమానం, మానసిక వేదన అనుభవించిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, నిజాలు బయటకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తన కుటుంబం వద్ద వాట్సాప్ చాట్స్, మెసేజ్‌లు, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఆధారాలు కూడా ఉన్నాయని బాధితురాలి తల్లి వెల్లడించారు.అలాగే భగీరథ్ చాటింగ్‌లో క్షమాపణలు చెప్పడం, ఎమోషనల్‌గా ఒత్తిడి చేయడం చేశారని బాధితురాలి తల్లి వాపోయారు. డిజిటల్ ఆధారాలను భద్రపరచి ఫోరెన్సిక్ పరీక్షలకు పంపాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. జనవరిలో బ్రేకప్ తర్వాత బాలిక మానసిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిందన్నారు. ఆనందంగా ఉండే తమ కుమార్తె పూర్తిగా మౌనంతో కుంగిపోయిందని తెలిపారు. ఆ సమయంలో నిందితుడి నుంచి తమకు పలుమార్లు కాల్స్ వచ్చాయని గుర్తు చేశారు. భగీరథ్ మెసేజ్‌ల వల్ల తమ కూతురు మానసికంగా కుంగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.2026 మార్చి, ఏప్రిల్‌లలో చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు తాము ముందుకు వెళ్లామని వివరించారు. ఆ సమయంలో పరోక్ష ఒత్తిళ్లు, రాజీ ప్రయత్నాలు, కేసు పెట్టవద్దంటూ తమకు అభ్యర్థనలు వచ్చాయన్నారు. ఏప్రిల్ 21వ తేదీ తమ కుటుంబంపై బ్లాక్‌మెయిల్, ఎక్స్‌టోర్షన్ ఆరోపణలతో ఫిర్యాదు నమోదు కావడం భయాందోళనకు గురయ్యామన్నారు. బాధితురాలికి న్యాయం చేయాల్సిన సమయంలో తమ కుటుంబాన్నే నిందితుల్లా చూపించే ప్రయత్నం జరిగిందని వివరించారు.ఏప్రిల్ 22వ తేదీ సంగప్ప అనే వ్యక్తి తమ ఇంటికి వచ్చి మాట్లాడాడని బాధితురాలి తల్లి చెప్పారు. ఏప్రిల్ 23వ తేదీన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను తాము కలిశామన్నారు. భరోసా కోసం వెళ్లినా తమను భయపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి తమ కుటుంబం నిరంతర భయం, భావోద్వేగ ఒత్తిడిలతో జీవిస్తోందని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.2026, మే 8న పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించి పోక్సో చట్టం కింద ఫిర్యాదు చేశామని బాధితురాలి తల్లి తెలిపారు. మైనర్ బాలిక కేసు అయినప్పటికీ ఐదు గంటలకుపైగా తాము పోలీస్ స్టేషన్‌లో వేచి ఉండాల్సి వచ్చిందన్నారు. జీరో ఎఫ్ఐఆర్‌పై పలుమార్లు ఒత్తిడి చేసిన తర్వాత తమ ఫిర్యాదును పోలీసులు స్వీకరించారని వివరించారు. ఆ సమయంలో తమ కుమార్తె మానసికంగా కుంగిపోయిందని ఆవేదన చెందారు.

# దేశంలో ఆధునిక డ్రోన్ సిస్టమ్ ఎపిలో తయారైంది: చంద్రబాబు



అమరావతి:

పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబ గుర్తొస్తారని, సత్యసాయిబాబా బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. పుట్టపర్తి దేశం గర్వించే రక్షణ కేంద్రంగా తయారవుతుందని తెలిపారు. పుట్టపర్తిలో ఎఎం సిఎ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం గర్వంగా ఉందని అన్నారు. పుట్టపర్తి లో ఎఎంసిఎ ప్రాజెక్టును రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణం అని భవిష్యత్ లో ఏర్పోస్పేస్ సిటీ ఏర్పాటవుతుందని, రాయల్ ఎన్ ఫీల్డ్ కూడా రాయలసీమకు వస్తోందని తెలియజేశారు. రతనాల సీమ రాయలసీమ ఒక దశలో కరువుసీమగా మారిపోయిందని ఆవేదనవ్యక్తం చేశారు. యుద్ధాల్లో వాడే డ్రోన్ కర్నూలు లో తయారు చేయడం ఎపికి గర్వకారణం అని దేశంలో ఆధునిక డ్రోన్ సిస్టమ్ ఎపిలో తయారైందని, రాయలసీమలో ఐరన్, ఓర్, టైమ్ స్టోన్ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని, ఇప్పుడు అదే స్పీడ్ తో ఫైటర్ జెట్ కూడా వస్తుందని చెప్పారు. సీమలో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటామని, అవకాశాలు తీసుకొస్తామని, వినియోగించుకునే బాధ్యత ప్రజలదని సూచించారు. పుట్టపర్తికి రూ.లక్ష కోట్లు పెట్టుబడులు రాబోతున్నాయని చంద్రబాబు నాయుడు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అందుకే వాళ్లకు వణుకు పుడుతుంది: టీపీసీసీ చీఫ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు దొంగ ఓట్లతో గెలిచారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే వాళ్లకు వణుకుపుడుతుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డితో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరగనున్న సర్ ప్రక్రియపై సుదర్శన్ రెడ్డితో వారు చర్చించారు.అనంతరం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. 14 రాష్ట్రాల్లో సర్ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. దుర్మార్గంగా ఓట్ల ప్రక్రియ జరిగిందంటూ మండిపడ్డారు. అందుకు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలే నిదర్శమన్నారు. దేశంలో 8.2 కోట్ల ఓట్లు జోడిస్తే.. 5.90 లక్షల ఓట్లు తొలగించారని విమర్శించారు. బెంగాల్‌లో రాజకీయ సమీకరణాలు మారి అధికారంలోకి రావాల్సిన పార్టీలు ఓటమి పాలయ్యాయన్నారు. బెంగాల్‌లో 90 లక్షల ఓట్లు తొలగించి.. 60 లక్షలు కలిపారని చెప్పారు.తెలంగాణలో వచ్చే రెండు ఏళ్లలో ఎన్నికలు లేవన్నారు. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియ ఏడాది జరపాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని తాము కోరామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. పేదల ఓట్లు తొలగిస్తే వారు సరైన డాక్యుమెంట్లు ఇవ్వలేరన్నారు. ఈ నేపథ్యంలో అందుకు 3 నెలలు సమయం ఇవ్వాలని చెప్పారు. మూడు సార్లు బీఎల్‌వో (దీూా)లు.. వారి ఇంటికి వెళ్లి పరిశీలన చేయాల్సి ఉందని తెలిపారు.కొన్ని చోట్ల బయట దేశస్థులు ఉన్నారనే నెపంతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా జరగాల్సి ఉందని ఆకాంక్షించారు. బీజేపీకి పడని ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ఎవరి ఓట్లు వారే కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. జూన్ 25 నుంచి తెలంగాణలో ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. జూలై 24 దాకా ఓటర్ల వివరాల సేకరణ ఉంటుందన్నారు. అక్టోబర్ 1వ తేదీన ఓటర్ల జాబితా ప్రచురణ చేస్తారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.

అన్వేషణ నేత్రం

# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం..



**చిట్యాల:జనసేన ప్రతినిధి,మే 15:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం సొసైటీ రైతులకు 10 కోట్లు ప్రకటించడం పట్ల చిట్యాల పాల సంఘం సొసైటీ చైర్మన్ జిట్ట రవి ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిట్ట రవి మాట్లాడుతూ పాల సంఘం సొసైటీ రైతుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి 10 కోట్లు ప్రకటించడం పాల సంఘం సొసైటీ మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. అలాగే సబ్సిడీ కింద గేదెలను మంజూరు చేసి పాడి రైతులను ప్రోత్సహిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు పాల సంఘం సొసైటీ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం సొసైటీ డైరెక్టర్లు గణేష్, రాజు, సత్తయ్య, యాదయ్య, బుచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, చల్మారెడ్డి, ఆనంద్, పెద్దగోని ముత్యాలు తదితరులు పాల్గొన్నారు..

# జెండా ఆవిష్కరణ -






నకిరేకల్ పట్టణం- సబ్ స్టేషన్‌లో నిర్వహించిన ×చీఖజ 327 జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొని జెండాను ఆవిష్కరించారు-ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ “విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కార్మిక పక్షపాతే” అని పేర్కొన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం “కార్మికుల పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచే విధానాలు తీసుకొస్తోంది. గత 12 సంవత్సరాలుగా రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు నూనె వాడొద్దు, బంగారం కొనొద్దని చెప్పడం విచారకరం” అన్నారు. “కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు కానీ అప్పుల పాలు చేశారు. మన ప్రజా ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది” అని తెలిపారు.

ప్రభుత్వ పథకాలు:

“ప్రస్తుతం మన ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది” అని వివరించారు.

నకిరేకల్ అభివృద్ధి: “నకిరేకల్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నాం.సాగునీటి పారుదల,విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నాం” అని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ×చీఖజ నాయకులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఆర్యవైశ్య మహాసభ పట్టణ కమిటీ అధ్యక్ష ఎన్నికలు



**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 15 (అన్వేషనేత్రం):**

ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్ష ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన సమావేశంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు మరియు ఎన్నికల నిర్వహణ బాధ్యతను చేపట్టే ఆర్యవైశ్య ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోటి చేసే అభ్యర్దులు నియమావళిని ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు 5000/- రూపాయలు డిపాజిట్ చేయాలని అన్నారు. నామినేషన్ పత్రంలో వున్న వివరాలను పూర్తి చేయాలని , నామినేషన్ పత్రంలో కోరిన విధంగా తగిన ఆధారాలు సమర్పించాలని అన్నారు. పట్టణ కమిటీ అధ్యక్ష ఎన్నిక 31 మే, 2026 తేదీన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయము ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.. ఎన్నికల సమయంలో అందరూ సంయమనం పాటించాలని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి సహకరించాలని అన్నారు. సెల్ ఫోన్ లు తీసుకొని ఎవరు రాకూడదని తెలిపారు. ఓటు వేయడానికి ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకుని రావాలని అన్నారు. నియమావళిని అతిక్రమిస్తే తగిన చర్యలు చేపడుతామని తెలిపారు. నిర్వహణ కమిటీ సభ్యులు తటస్థంగా వుండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ కాపీలను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు, మాజి జిల్లా అధ్యక్షులు కర్నాటి కిషన్, జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్య, నాయకులు తోట శ్యామ్ ప్రసాద్, రాచర్ల కమలాకర్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, తప్సి గాంధి, గుండా శ్రీధర్, కొండా శ్రీనివాస రావు, విశ్రాంత ఉపాధ్యాయులు గుండా రమేష్, పి వి లక్ష్మీనారాయణ, దేవరశెట్టి జనార్ధన్, వనమాల వెంకటేశ్వర్లు, దిండిగపు యాదగిరి, బిక్కుమళ్ల అరుణ్ కుమార్, ఓరుగంటి శ్రవణ్ కుమార్, తల్లాడ ఉపేందర్, సోమా సురేష్, బండారు శేఖర్, కంది బండ గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, సిజిఎస్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి.

**పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచేలా ధరల పెంపు**

**సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



సూర్యాపేట మే: 15 అన్వేషణేత్రం): : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సిజిఎస్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే యుద్ధం మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలపై పెట్రోల్ పై లీటరుకు 3.14 పైసలు, డీజిల్ పై లీటరుకు3.11 పైసలు, సిజిఎస్ గ్యాస్ పై లీటరుకు2 రూపాయలు పెంచడం సమంజసం కాదన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం ప్రజలపై పెట్రోల్, డీజిల్ భారం మోపిందని విమర్శించారు. గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని ప్రజలు మొత్తుకుంటుంటే పెంచమని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ప్రజలపై బారాలు మోపడంలో అర్ధం లేదన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

**రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**తూర్పు తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు**

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 15 (అన్వేషనేత్రం):**

స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ




రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం తూర్పు తెలంగాణా ప్రాంతీయ స్థానిక సంస్థల సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని దేవి, సభ్యురాలు సుజానా యాదవ్, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు,గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు.

# కాళేశ్వర క్షేత్రంలో సరస్వతీ అంత్య పుష్కర పుష్కరాలు

**డిప్యూటీ సీఎంకు ఆహ్వానపత్రిక అందించిన మంత్రి కొండా సురేఖ**





జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వేదికగా సరస్వతీ నది అంత్య పుష్కరాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పుష్కరాలలో పాల్గొనాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రజా భవన్ కు ప్రత్యేకంగా వచ్చి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, దేవాదాయ శాఖ డైరెక్టర్ ఎం. హనుమంతరావు, ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వేదోచ్ఛారణలతో ఆశీర్వదించారు. సరస్వతీ అంత్య పుష్కరాలను మే 21 నుంచి జూన్ 1 వరకు 12 రోజుల పాటు కాళేశ్వరంలో నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎంకు మంత్రి కొండా సురేఖ వివరించారు. మే 21న ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో వేడుకలు ప్రారంభమవుతాయి. కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజేంద్ర సరస్వతి స్వామి తొలి పుష్కర స్నానాన్ని ఆచరిస్తారని డిప్యూటీ సీఎంకు వివరించారు. త్రివేణి సంగమం వద్ద ప్రతిరోజూ గంగా హారతి నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని వివరించారు.

# చందుపట్ల శ్రీ శివరామ క్షేత్రంలో ఘనంగా నందికి అభిషేకం

**మాస శివరాత్రి సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామికి అన్నాభిషేకం**

సూర్యాపేట జిల్లా న్యూస్ మే :15 (అన్వేషనేత్రం): సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల శ్రీ శివరామ క్షేత్రంలో శుక్రవారం మాస శివరాత్రి మరియు త్రయోదశి సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం తదుపరి అన్నాభిషేకం అనంతరం శ్రీ నందీశ్వర స్వామికి పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు మాట్లాడుతూ





సమస్త పితృ దోషాలు జాతక గ్రహ దోషాల నివారణ కోసం మహిమాన్విత కార్యం శ్రీ నందీశ్వర స్వామి వారికి త్రయోదశి రోజున అభిషేకం అనంతరం నందికి విశేష అలంకరణ చేయటం జరుగుతుంది అన్నారు.మాస శివరాత్రి త్రయోదశి రెండు ఒకే రోజు రావటంతో ఘనంగా శివుడికి అన్నభిషేకం అనంతరం ఒకవేయి ఎనిమిది రుద్రాక్షలతో విశేషంగా అలంకరించమన్నారు. ఒకే క్షేత్రంలో శివ కేశవులు కొలువుదీరి భక్తుల కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా స్వామి వార్లు ఇక్కడ అనుగ్రహిస్తారని తెలిపారు.ప్రతి సోమవారం శివుడికి అభిషేకం శనివారం రామచంద్ర స్వామికి మరియు శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు సింధూర అభిషేకాలు ఆకుపూజలు నిర్వహిస్తామని సమస్త భక్త జనం శ్రీ చందుపట్ల శివరామ క్షేత్రంను దర్శించి తరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# 'బడిబాట'తో సర్కారు చదువులకు ఊపు



తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తోంది. గ్రామాల నుంచి పట్టణాల వరకు వాడవాడలా ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కల్పిస్తారు. ఇందులో భాగంగా చదువు మానేసిన విద్యార్థులను తిరిగి బడిలోకి తీసుకురావడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. మే 14వ తేదీ నుండి నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచడం, డ్రాప్ అవుట్‌లను తగ్గించడం, విద్యపై చైతన్యం తీసుకురావడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలను అధికారులు, ఉపాధ్యాయులు ఇప్పటికే సంప్రదించారు. బడి బాట కార్యక్రమాన్ని తొలుత తల్లిదండ్రుల సమావేశాలతో ప్రారంభించి సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలతో ఒక ఉత్సవంగా నిర్వహించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ క్లాస్‌రూములు, ఇంగ్లీష్ మాధ్యమ బోధన, ప్రీ-ప్రైమరీ తరగతుల ఏర్పాటు వంటి చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వేలాది పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, స్మార్ట్ బోధన సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే మన ఊరు-మన బడి కార్యక్రమంతో పలు ప్రభుత్వ పాఠశాలలు ఆధునిక రూపు సంతరించుకున్నాయి. అలాగే విద్యార్థులు ఆకలితో చదువు మానేయకుండా ప్రభుత్వం అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను మరింత విస్తరించింది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంతోపాటు అల్పాహారం కార్యక్రమాన్ని కూడా బలోపేతం చేస్తున్నారు. విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో సబ్బులు, నూనె, టూత్‌పేస్ట్, ఇతర వ్యక్తిగత అవసరాలకోసం విద్యార్థులకు అదనపు సహాయం అందుతోంది. హాస్టళ్లలో ఆహార నాణ్యత పెంపు, పరిశుభ్రత, భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోంది. హాస్టళ్లలో కిచెన్ల ఆధునీకరణకు ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. ముఖ్యమంత్రితో సహా రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పలుమార్లు గురుకులాలు, ప్రభుత్వ హాస్టళ్లను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, హాస్టల్ వసతులు, ఆరోగ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నేరుగా హాస్టళ్లపై పర్యవేక్షణ పెంచడంతో పరిస్థితుల్లో మార్పు వస్తోందని తల్లిదండ్రులు భరోసాతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలివ్వడంతో 95 శాతంపైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయి. తెలంగాణ ఎస్‌ఎస్‌సి ఫలితాల్లో పలు ప్రభుత్వ పాఠశాలలు 100% ఫలితాలు సాధించాయి. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా మెరుగైన ప్రతిభ కనబరచడం ప్రభుత్వ విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుకు నిదర్శనం. గురుకులాలు, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలు ఉత్తమ ఫలితాలు నమోదు చేశాయి. చాలామంది విద్యార్థులు ఆర్థిక పరిస్థితులు, కుటుంబ సమస్యలు, ప్రైవేట్ విద్యా సంస్థల ఒత్తిళ్ల కారణంగా చదువు మధ్యలోనే మానేస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. 'బడి బాట'తో డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి వారందరినీ మళ్లీ విద్యా వ్యవస్థలోకి తీసుకురావడంపై అధికారులు దృష్టి పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ తర్వాత చదువు మానేసే పరిస్థితులను తగ్గించడంలో ఈ చర్యలు కీలకంగా మారుతున్నాయి. దేశంలోనే ఆదర్శవంతమైన రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థగా వీటిని తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒకే క్యాంపస్‌లో స్కూల్, ఇంటర్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, క్రీడలు, డిజిటల్ లెర్నింగ్ వంటి సదుపాయాలు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వం చెబుతోంది. తెలంగాణ రాష్ట్ర విద్యా విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావడానికి విద్యావేత్త ఆకునూరి మురళి నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన సూచనల అమలుకు ప్రభుత్వం అడుగులేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు ఒకే రకం సమగ్ర విధానాన్ని తీసుకురావడం, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధనను విస్తరించడం, ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేయడంపై ఈ నివేదికలో కీలక సూచనలు ఉన్నాయి. విద్యను పూర్తిగా కార్పొరేట్ వ్యవస్థ ఆధీనంలోకి వెళ్లకుండా ప్రభుత్వ విద్యను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆ నివేదిక ముఖ్య ఉద్దేశాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇంటర్మీడియెట్ విద్య బలోపేతానికి కూడా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలిస్తున్నాయి. ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా ఈసారి దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఫస్ట్ ఇయర్‌లో 66.20%, సెకండ్ ఇయర్‌లో 70.58 శాతం ఉత్తీర్ణత సాధించారు. మైనారిటీ గురుకుల జూనియర్ కాలేజీల్లో 41 కాలేజీలు 100 శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం విశేషం.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

### ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హోండా షోరూంలో ఇటీవల హోండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %%% యువతకు నచ్చే విధంగా హోండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హోండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హొండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హోండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హోండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హోండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

### వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

**పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.**

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

### కాగితం విలాస వస్తువు కాదు

### తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతకు ప్రాధాన్యం

## చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 15 :**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో వ్యవసాయ మార్కెట్ యార్డుకు సంబంధించిన ధాన్యం కొనుగోలు సేకరణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ ప్రొవైడర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధాన్యం సేకరణ, మద్దతు ధర అమలు, తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలింపు వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. దేవరకొండ ప్రాంతంలో లారీల కొరత, హమాలీల సమస్య ఉన్న నేపథ్యంలో ఇతర అవసరాలకు వినియోగిస్తున్న లారీలు, డీసీఎంలను తాత్కాలికంగా ధాన్యం రవాణాకు వినియోగించాలని సూచించారు. ధాన్యంలో తాలు, చెత్త పేరుతో మిల్లర్లు కటింగ్‌లు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు పక్షపాత ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు నిర్ణయాలకే ఆలస్యం జరిగేదని, ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపిన ఘటనలను గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు బోనస్ అందిస్తోందన్నారు. దేశ చరిత్రలోనే అత్యధిక స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి కావడంతో అక్కడక్కడా కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినప్పటికీ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రూ.22 వేల కోట్ల వ్యయంతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీ, తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠాను అరెస్ట్ చేసిన జిల్లా పోలీస్

## డీఎస్పీ కె. శివరాం రెడ్డి

**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 15:**

అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ పంపిణీ చేస్తున్న ఐదుగురు యువకులను కనగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.లక్ష విలువైన 2.2 కేజీల గంజాయి, రెండు కత్తులు, మూడు సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.
డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా పోలీసులు "మిషన్ పరివర్తన్" పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో చండూర్ సీఐ టి.రాము పర్యవేక్షణలో కనగల్ ఎస్సై కే.రాజీవ్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం జి.ఎల్ గార్డెన్ వెనుక భాగంలో దాడి నిర్వహించారు. వేపచెట్టు కింద గంజాయి పంచుకుంటున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 2.2 కేజీల గంజాయి లభ్యమైంది. అలాగే గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్న టీఎస్-05-యఫ్ సి-3372 నంబర్ గల బైక్,మూడు సెల్‌ఫోన్లు,రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారు బొడ్డు చందు (19), కానుగు సాయిరామ్ (24), జిల్లా చందు (23), చాడ క్రాంతికుమార్ (23), బొమ్మరగోని అంజి అలియాస్ నిరంజన్ (19)గా పోలీసులు గుర్తించారు. వీరంతా కనగల్ మండలానికి చెందినవారేనని తెలిపారు. విచారణలో భాగంగా నిందితులు హైదరాబాద్ ధూల్‌పేట్‌కు చెందిన ఓ మహిళ వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి గత మూడు నెలలుగా విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.




గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకంగా "గంజాయి పోలీస్ కంట్రోల్ రూమ్" ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై సమాచారం ఉన్నవారు 8712670266 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. కేసును ఛేదించిన ఎస్సై రాజీవ్‌రెడ్డి, సిబ్బంది రమేశ్, సురేష్, విజయశేఖర్, రవీందర్‌రెడ్డి, వెంకన్న, వీరయ్య, వెంకట్‌రెడ్డి, గోపిలను డీఎస్పీ అభినందించారు

# మద్దెపురి సతీష్ చంద్ర యాదవ్ చేసిన సేవలు మరువలేనివి: డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 15 :**

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా మద్దెపురి సతీష్ చంద్ర యాదవ్ ఆ శాఖకు అందించిన సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు కొనియాడారు. ఇటీవల కాల్వ ప్రమాదంలో మరణించిన సతీష్ చంద్ర యాదవ్ స్మారకార్థం జిల్లా కేంద్రంలోని బండారు గార్డెన్‌లో నిర్వహించిన సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు భార్య మద్దెపురి ప్రవళిక, కుమార్తెలు మీనాక్షి, హరిణిని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మాట్లాడుతూ, సతీష్ చంద్ర యాదవ్ తన శాఖలో ఉత్తమ సేవలు అందించి ఉన్నతాధికారుల ప్రశంసలు



పొందారని తెలిపారు. అలాగే యాదవ కులాభివృద్ధికి కృషి చేస్తూ సంఘ భవన నిర్మాణానికి రూ.15 లక్షలు విరాళంగా అందించారని గుర్తుచేశారు. ఆయన ప్రమాదవశాత్తు మృతి చెందడం ఎంతో దురదృష్టకరమని, యాదవ సంఘానికి ఇది తీరనిలోటని పేర్కొన్నారు. కుటుంబానికి యాదవ సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లెబోయిన కాన్సి రాములు, సీనియర్ అడ్వకేట్ శ్యాంసుందర్, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణ, తరాల పరమేష్, విద్యావంతుల జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు, మద్ది శ్రీనివాస్ యాదవ్, పర్వతాలు, రావుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మరోసారి మోసం చేసిన బిజెపి



**నేరేడుచర్ల:-మే 15 అన్వేషనేత్రం**

సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు ధ్వజం

పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలను పెంచి కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలను మరోసారి మోసం చేసిందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.... నిరుపేదల పొట్ట గొట్టి కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని పంచుతున్న మోడీ నిజస్వరూపాన్ని దేశ ప్రజలందరూ నిశితంగా గమనించాలని ఇటీవల జరిగినఐదు రాష్ట్రాల ఉప ఎన్నికల ప్రచారంలో పెట్రోలియం ఉత్పత్తులు ధరలు పెంచబోమని పదే పదే ప్రకటించిన మోడీ షా ద్వయం ఎన్నికలయ్యాక వారి విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నారని ఇటీవలనే కమర్షియల్ సిలండర్ ధర వక్కింటికి వెయ్యి రూపాయలు అమాంతం పెంచారని, ఈ రోజున పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారని రానున్న కొద్ది రోజులలో డొమెస్టిక్ సిలిండర్ ధర కూడా పెంచేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని గల్ఫ్ కంట్రీస్ లో జరుగుతున్న యుద్ధాన్ని అడ్డం పెట్టుకొని ఈ విధంగా దరలు పెంచుతున్నారని పరిపాలించడం చేతకాక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని 2008వ సంవత్సరంలో ప్రపంచంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఏర్పడి అల్లాడిపోతున్న సందర్భంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ భారతదేశ యొక్క గ్రోత్ రేటు 7.9 గా ఉంచారని కానీ నేటి ప్రభుత్వ నేతలు కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ సొమ్ము ధారాధత్తం చేయడం ద్వారా నిరుపేదలు తీవ్ర అవస్థ పడుతున్నారని 16 మంది ప్రధాన మంత్రులు ఈ దేశంలో గతంలో పనిచేశారని కానీ ఆనాటికి 76 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే దేశానికి అప్పు ఉండేదని కానీ నేడు బిజెపి ప్రభుత్వంలో రెండు లక్షలముప్పై నాలుగు వేల కోట్ల అప్పు గా పెరిగిందని ఈ అప్పుల డబ్బుతో ప్రజలకు ఉచిత విద్య ఉచిత వైద్యం నిత్య జీవితావసరవస్తువులు సబ్సిడీపై ఇవ్వ లేదని పైగా యూపీఏ ప్రభుత్వంలో సిలిండర్ పై ఇచ్చిన సబ్సిడీ నేటి బిజెపి ప్రభుత్వం ఎత్తివేసిందని ఆయన అన్నారు
నీరవ్ మోడీకి 14 వేల కోట్లు విజయ్ మాల్యాకు 9000 కోట్లు గౌతమ్ అదానికి లక్ష ముప్పై వేల కోట్ల రుణమాఫీ చేశారని అందుకే దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నదని ఆయన అన్నారు త్వరలో విద్యుత్ స్మార్ట్ కరెంటు మీటర్లు ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించారని ఈ మీటర్లలో సెల్ ఫోన్ మాదిరిగా ముందుగానే రీఛార్జి చేసుకోవాలని ఇదొక స్మార్ట్ దోపిడీ అని ఈ మీటర్ల వల్ల కరెంటు బిల్లులు రెండింతలు అవుతాయని కరెంటు చార్జీలు పెంచకుండా కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను దోపిడీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ప్రజలంతా బిజెపి వారి మాయమాటలు నమ్మ వద్దని కులం పేరుతో మతం పేరుతో దేశాన్ని విడదీసి దేశ సంపదను కొల్లగొడుతున్నారని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు ఆయన వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి మూళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ప్రజాసంఘాల నాయకులు బండి శ్రీనివాస్ ఉన్నారు.

# ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసింది - మంత్రి పొన్నం ప్రభాకర్ గారు

దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసింది..కిషన్ రెడ్డి గారు ,బండి సంజయ్ గారు పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు..
నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచింది



గతంలో యూపిఎ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న నరేంద్ర మోదీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే ..మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటన లో పెట్రోల్ ,డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే అనుమానం వచ్చింది నడ్డి విరవపోతున్నారు అని ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు..యుద్ధం కారణం చూపుతున్నారు..యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉంది. పెట్రోల్ డీజిల్ ధరల పై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నాం..
పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలి..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు









కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, ధాన్యం తూకాలు, రైతులకు అందుతున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే గారు, ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కాలి. తేమ, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు" అని స్పష్టం చేశారు. అనంతరం చిట్యాల పట్టణంలోని భాగ్యలక్ష్మి మిల్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం దిగుమతి కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం నిల్వ, రవాణా, దిగుమతి ప్రక్రియలను సమీక్షించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ౹ాజూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు "రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం" అని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే వేముల వీరేశంగారు సమీక్ష

నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఐజు, ాణలు, ాజులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గారి ముఖ్య ఆదేశాలు: ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి. ఎండాకాలంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా అధికారులు స్పందించాలని అన్నారు. "రైతులకు, గృహ వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలి. విద్యుత్ అంతరాయం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకూడదు" అని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ స్తంభాలు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఓవర్‌లోడ్ సమస్యలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని తక్షణ చర్యలకు ఆదేశించారు.



# అన్నదాతకు అండగా వేగవంతమైన ధాన్యం కొనుగోళ్లు!



రైతు పక్షపాతి మన రేవంత్ అన్న
అన్నదాతకు భరోసా – రేవంత్ అన్న సర్కారే భరోసా!
చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి

ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తూ రైతు సంక్షేమమే పరమావధిగా అడుగులు వేస్తున్న మన ప్రజా ప్రభుత్వం

ముఖ్యాంశాలు:

యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు: రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని, ఏ ఒక్క రైతు కూడా కళ్లాల్లో వేచి చూడకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు.క్షేత్రస్థాయి పర్యవేక్షణ: కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారులను నియమించి, ధాన్యం సేకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం.ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ: అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు, సేకరించిన పంటను వెంటనే సురక్షితమైన గోదాములకు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాం.వేగవంతమైన నగదు జమ: పంట విక్రయించిన వెంటనే రైతు ఖాతాల్లోకి నగదు జమ అయ్యేలా చెల్లింపుల ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసింది.రైతు కన్నీరు తుడవడమే మన ప్రభుత్వ లక్ష్యం. ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసి, అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తాం. రైతు క్షేమమే తెలంగాణ క్షేమం.

# రాజకీయ వారసత్వం అంటే సంస్కారం ఉండాలి.. అరాచకం కాదు!

మహిళల పట్ల, తోటి విద్యార్థుల పట్ల గౌరవం లేని వారు ప్రజాప్రతినిధులుగా ఉండటానికి అర్హులా..?
మహిళల గౌరవంపై నీతులు చెప్పే బండి సంజయ్ గారు.. మీ ఇంట్లోని అరాచకం మీకు కనిపించడం లేదా..?
బి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి



ర్రాజజ ఉపాధ్యక్షురాలు

కేంద్ర మంత్రి హోదాలో ఉండి మహిళా రక్షణ గురించి మాట్లాడే బండి సంజయ్ గారు, ముందు మీ కుమారుడికి సంస్కారం నేర్పించండి. గతంలో ఒక ఆడపిల్ల విషయంలో తోటి విద్యార్థిపై మీ అబ్బాయి చేసిన దారుణమైన దాడిని అలాగే మొన్న ఒక ఆడపిల్లపై జరిగిన లైంగిక దాడిని రాష్ట్రమంతా చూసింది.ఒక ఆడపిల్ల ఆత్మగౌరవంతో ముడిపడిన విషయంలో అంత అహంకారంగా ప్రవర్తించడం మీ కుటుంబ సంస్కారాన్ని తెలియజేస్తోంది.

అధికార మదంతో సామాన్యులపై దాడులు చేస్తూ, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారు ప్రజాప్రతినిధులుగా ఉండటానికి అర్హులా?..మీ అబ్బాయి చేసిన ఈ అరాచకానికి సమాజానికి మీరు ఇచ్చే సమాధానం ఏంటి?..

కేంద్ర మంత్రి హోదాలో ఉండి మహిళా రక్షణ గురించి నీతులు మాట్లాడే బండి సంజయ్ గారు, ముందు మీ కుమారుడికి తోటి విద్యార్థుల పట్ల, ముఖ్యంగా ఆడబిడ్డల పట్ల ఎలా ప్రవర్తించాలో నేర్పించండి.

మీ అబ్బాయి అరాచకాలు వీడియోలతో సహా బయటపడినా, కనీసం పశ్చాత్తాపం లేకుండా సమర్థించుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.

మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడబిడ్డల జోలికి వస్తే ఎంతటి వారినైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదు. అధికారం ఉంది కదా అని అరాచకాలు చేస్తే ప్రజలే మీకు బుద్ధి చెబుతారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ ను అందజేసిన ప్రభుత్వ సలహాదారు , ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్రాత్రేయ.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్థూ .తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదికను అందజేసిన నోరి దత్తాత్రేయుడిని అభినందించిన ముఖ్యమంత్రి.క్యాన్సర్‌పై పోరాటంలో నోరి దత్తాత్రేయుడు రూపొందించిన అట్లాస్ ఎంతో ఉపయోగకరమన్న సీఎం రేవంత్ రెడ్డి.క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అన్వేషించే అవకాశం ఈ నివేదిక ద్వారా లభిస్తుందన్న సీఎం .నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందన్న ముఖ్యమంత్రి. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామన్న సీఎం.ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా అందించాలని సూచన.



# పెండింగ్ లో ఉన్న కూలీల వేతనాలు విడుదల చేయాలి

**రెండుసార్లు ఫోటోలు తీసే విధానం రద్దు చేయాలి.**

**పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలి**

**విబి జి రాంజీ చట్టం రద్దు చెయ్యాలి.**

**గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్దించాలని**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దేవరకొండ యాదగిరి**

నాగారం:గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయలు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దేవరకొండ యాదగిరి డిమాండ్ చేశారు. శు క్రవారం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను బంద్ చేశారు. అనంతరం పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా పార్లమెంట్ లో వామపక్షాలు మద్దతుతో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో ఆమోదించదన్నారు. 2006 అక్టోబర్ 2 నుండి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని చెప్పారు. దీని ద్వారా కోట్లాదిమంది వ్యవసాయ వ్యవసాయ కార్మికులకు , చిన్న, మధ్య తరగతి రైతాంగానికి చేతినిండా పని కల్పించబడిందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పని కోసం పేదల వలసలు తగ్గాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులలో కనీస వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు . ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు దేశంలో మొదటిసారి అమలు జరిగాయ అన్నారు. కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వేతనాల రూపంలో పేదలకు ఇవ్వడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. పేదరికం, అప్పుల ఊబి నుండి కోట్లాది నిరుపేద కుటుంబాలు బయటపడ్డాయని గుర్తు చేశారు. 2008లో ప్రపంచంలో ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు భారతదేశాన్ని గట్టెక్కించినది గ్రామీణ ఉపాధి హామీ చట్టం అని నొక్కి చెప్పారు. పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు.రోజు కూలి రూ. 600 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉధృతం అవుతున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు.



దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని,గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తాము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందన్నారు . పని దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొంది అన్నారు. కనీస వేతనం రోజు కూలి రూ 178 గా పేర్కొన్నదని,ఇది రాజ్యాంగబద్ధ పని హక్కును హరించడమే అని అన్నారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకో చూస్తున్నదని ఆరోపించారు.

రోజు కూలి రూ. 307 ఇవ్వాలి కానీ రూ 150 మించి పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . వీటిని కూడా అనేక గ్రామాలలో గత సంవత్సరం చేసిన పనికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చేస్తున్న పనికి నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని చెప్పారు.వారం వారం కూలీల వేతనాలు ఇవ్వాలి అనే చట్టం డైరెక్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయి కానీ పని ప్రదేశంలో త్రాగడానికి నీరు, నీడకు టెంటు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్ వంటికనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బిజెపి ప్రభుత్వం పేదలపై కక్షగట్టి పనిని తీసివేయాలని చూస్తున్నదని అందులో భాగమే అని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు.అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలుతీస్తామంటున్నారని,మెట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఎకౌంటు నంబర్ల లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డు లను తొలగించాలని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లో పెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు.పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు.పట్టణ పేదలకు ఉపాధి పని కల్పిస్తాం పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తంగిలపల్లి ఎల్లయ్య, పి. లింగయ్య, సైదులు, రాయల సుజన, వెంకన్న,ఎల్లమ్మ, యశోద, శోభ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రుడిని సన్మానించిన ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్



**నాగార్జునసాగర్ నియోజకవర్గం**

అనుముల మండలం యాచారం గ్రామానికి చెందిన రైతు బుర్రి కృష్ణ –జ్యోతి గార్ల కుమారుడు బుర్రి సందీప్ యాచారం ప్రభుత్వ పాఠశాల లో విద్యానభ్యసించి ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 538 మార్కులు సాధించి అనుముల మండల టాపర్ గా నిలువడం జరిగింది. ఈ సందర్భంగా లిూ.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు గ్రామానికి విచ్చేసి బుర్రి సందీప్ ని అభినందించి శాలువ తో సన్మానించి, టోకెన్ అఫ్ అప్రెసియేషన్ కింద నగదు పారితోషికాన్ని అందజేసి, ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ చిన్న రైతు కుటుంబం లో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ మండలం లోనే ఉత్తమ మార్కులు తెచ్చుకొని కన్న తల్లిదండ్రుల,చదువు చెప్పిన ఉపాధ్యాయుల, పుట్టిన ఊరు కి పేరు తెచ్చిన బుర్రి సందీప్ ని ప్రత్యేక అభినందనలు తెలిపి, భవిష్యత్ లో మరింత కష్టపడి చదివి ఐఏఎస్ అవ్వాలన్న తన ఆశయాన్ని నెరవేర్చుకోవాలని అభిలాషించారు.ఈ



కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బుర్రి ముత్తయ్య యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన మల్లేష్ యాదవ్,శీలం శేఖర్, నడ్డి సైదులు, కట్టెబోయిన సైదులు, రవి, శంకర్, కాంసాని పెద్ద నాగయ్య యాదవ్, కాంసాని అంజయ్య, పుట్ట విజయ్ ముదిరాజ్, మన్నెంకోటి, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు

# జనగణనతోనే అభివృద్ధికి దిశ

**ప్రజలు పూర్తి సహకారం అందించాలి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 15 :**

భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని ఆయన తెలిపారు. భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారుల వంటి అంశాల రూపకల్పనలో జనగణన గణాంకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు సమగ్ర సమాచారం జనగణన ద్వారానే లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా జనగణన స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ గుర్తింపు కార్డులతో వచ్చే అధికారులకు సరైన సమాచారాన్ని అందించి జనగణన విజయవంతానికి తోడ్పడాలని కోరారు. ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఇతర ప్రయోజనాల కోసం వినియోగించబోమని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలు లేకుండా నిజమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రణాళికల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. జనగణన పేరుతో మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. అధికారిక ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా



వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీలు లేదా పాస్‌వర్డ్‌లు అడగరని స్పష్టం చేశారు. అలాంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఇంటి వసతులు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఉపాధి, తాగునీటి సదుపాయం, గృహ పరిస్థితులు వంటి సాధారణ సమాచారాన్ని మాత్రమే వెల్లడించాలని తెలిపారు. జనగణన పేరుతో ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకుల ద్వారా వ్యక్తిగత లేదా బ్యాంక్ వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్ ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమగ్ర గణాంకాల రూపకల్పన ద్వారా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా స్పందించి జనగణన--2027ను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు ఎం.డి. ఉస్మాన్, మారోజు మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# ఆఫ్ఘాన్‌తో తలపడే భారత జట్టు ఇదేనా?

అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ, ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం భారత బ్యాటింగ్ విభాగంలోని ప్రధాన ఆటగాళ్లను కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించి ఒక టెస్ట్ మ్యాచ్, మూడు వన్డేలు ఆడనుంది. ఈ ఏకైక టెస్ట్ మ్యాచ్ జూన్ 6 నుంచి 10 వరకు చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ స్టేడియంలో జరగనుంది. కాగా, ఈ మ్యాచ్‌కు సంబంధించిన భారత టెస్ట్ జట్టు వివరాలు లీక్ అయ్యాయి. ఇందులో గుజరాత్ టైటాన్స్ స్టార్ ప్లేయర్‌ను తప్పించినట్లు సమాచారం. మ్స ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, బ్యాటింగ్ కోర్ గ్రూపులో సెలక్టర్లు ఎలాంటి మార్పులు చేయడం లేదు. గతంలో శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతినిస్తారని వార్తలు వచ్చినప్పటికీ, తాజా నివేదికల ప్రకారం గిల్ జట్టులో ఉండటమే కాకుండా జట్టును నడిపించే అవకాశం ఉంది. ఈ జట్టులో కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్ వంటి అనుభవజ్ఞులు ఉండనున్నారు. గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ బి. సాయి సుదర్శన్ టెస్ట్ క్రికెట్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో (సగటు 27.4), అతని స్థానంలో కర్ణాటక బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను ఎంపిక చేసే అవకాశం ఉంది. పడిక్కల్ డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా గాయాల బెడద దృష్ట్యా, ఈ టెస్ట్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో భాగం కానందున అతనికి విశ్రాంతినివ్వనున్నారు. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణల ఎంపిక ఐపీఎల్ పనిభారంపై ఆధారపడి ఉంటుంది. రంజీ ట్రోఫీలో రాణించిన ఆకిబ్ నబీ వంటి కొత్త ముఖాలకు అవకాశం దక్కవచ్చు.

ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడే భారత ప్రాబబుల్ టెస్ట్ జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్, రిషబ్ పంత్ (కీపర్), ధ్రువ్ జురెల్ (కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకిబ్ నబీ, హర్ష్ దూబే, మహమ్మద్ షమీ, అన్షుల్ కాంబోజ్.

# రాజకీయ బ్యానర్లు, జెండాలు, హోర్డింగ్‌లు తీసుకురావద్దు

ఐపీఎల్?లో భాగంగా ఆదివారం జరిగే మ్యాచ్? నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్? తన అభిమానులకు ఓ విజ్ఞప్తి చేసింది. ఈ మ్యాచ్?కు రాజకీయ పార్టీలకు చెందిన ఎలాంటి బ్యానర్లు, జెండాలు, హోర్డింగ్?లు తీసుకురావద్దని సూచించింది. "మైదానానికి వచ్చి క్రికెట్, క్రీడాస్ఫూర్తిని ఆస్వాదించండి. మా సూపర్ ఫ్యాన్స్‌కు ప్రేమతో ఓ విజ్ఞప్తి. పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన జెండాలు, హోర్డింగ్స్, బ్యానర్లు తీసుకురావొద్దు. పసుపు రంగుపై ప్రేమతో గేమ్‌ను ఎంజాయ్ చేయండి" అని సీఎస్?కే ఓ ప్రకటనలో పేర్కొంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా సినీ నటుడు విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలోనే ఈ విజ్ఞప్తి చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, ఆదివారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్‌తో చెన్నై జట్టు తలపడనుంది. విజయ్? నేతృత్వంలోని తమిళ వెట్రిగ కళగం పార్టీ అధికార గుర్తు విజిల్ కావడమే ఇందుకు కారణం. అటు సీఎస్?కే అభిమానులకు సైతం విజిల్?తో విడదీయరాని అనుబంధం ఉంది. కొన్నేళ్లుగా సీఎస్?కే 'విజిల్ పోడు' అనే నినాదాన్ని ప్రచారం చేస్తోంది. దీంతో సీఎస్?కే మ్యాచ్? జరిగిన ప్రతీ సారి అభిమానులు మైదానంలోకి విజిల్? తీసుకుని వచ్చి ఎంజాయ్ చేస్తుంటారు.కాగా, చెన్నైలోని స్టేడియంలోకి రాజకీయ చిహ్నాలను అనుమతించకపోవడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది జరిగిన ప్రపంచకప్ సమయంలో కూడా ఫ్యాన్స్‌ను టీవీకే గుర్తు అయిన విజిల్‌ను అభిమానులు మైదానంలోకి తీసుకెళ్లకుండా అడ్డుకొన్నారు. అప్పట్లో స్టేడియం బయట కూడా విజిల్స్ విక్రయాలను పోలీసులు నిషేధించారు. ఇది అభిమానులను తీవ్ర కలవరానికి గురి చేసింది. ఈ క్రమంలోనే స్పందించిన తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ దీనిపై వివరణ ఇచ్చింది. తాము లేదా బీసీసీఐ, ఐసీసీ విజిల్‌పై ఎటువంటి ఆంక్షలు విధించలేదని వెల్లడించింది. ఇది కేవలం స్థానిక పోలీసు యంత్రాంగం విధించిన ఆంక్షలు మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది. ఇదిలా ఉండగా, తమిళనాడు రాజధాని చెన్నై బిజీబిజీగా మారింది. చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.



# ప్రియాన్ష్ ఆర్యపరుగుల విధ్వంసం

ధర్మశాల వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా పంజాబ్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే, ప్రియాన్ష్ ఆర్య రూపంలో తన నిర్ణయం ఎంత తప్పో అతనికి వెంటనే అర్థమైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన ఆర్య, తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం ఆరు ఓవర్ల లోపే ఢిల్లీ బౌలింగ్ విభాగాన్ని చిన్నాభిన్నం చేశాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ప్రియాన్ష్ ఆర్య ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో పవర్ ప్లే (తొలి 6 ఓవర్లు) ముగియకముందే అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన భారతీయ ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ

ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవనున్నట్లు సమాచారం.



# కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం

'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.




# విడాకులకపై నటి మౌనీ రాయ్ చిరాకు

## అవాస్తవ ప్రచారాలు ఆపాలని పోస్ట్

తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్– మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434